# అందమైన నగరం

● బాలం వెంకట్రావు ●

అవధాన్లుకి మేనల్లుడి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చినప్పట్నుంచీ ఒకటే ఆరాటంగా ఉం



మేనల్లుడు మనోహరం హైదరాబాదు రమ్మని వ్రాశాడు. ఆ సంగతి ఊళ్ళో అందరికీ చెప్పాడు గర్వంగా. ఓ సుముహూర్తాన పెట్టేబేడాతో సహా రైలెక్కాడు. ఆ రాత్రంతా భాగ్యనగరం శోభను ఊహించుకుంటూ జాగరణ చేశాడు.

రైలు హైద్రాబాదు చేరుకొంది.

మేనల్లుడు మనోహరం స్టేషనుకి వచ్చాడు.

ప్లాట్‌ఫారం మీద కాలు పెట్టేటప్పటికి అవధాన్లు సంతోషం సంతోష్ నగరమంత అయిపోయింది.

ఇద్దరూ బయటికొచ్చి ఆటో ఎక్కారు. నున్నని రోడ్డుమీద జోరుగా పోతోంది ఆటో.

"ఇది పబ్లిక్ గార్డెన్... ఇది అసెంబ్లీ భవనం. అదిగో అది రవీంద్రభారతి... అది..." చెప్పుకుపోతున్నాడు మనోహరం.

అవధాన్లు అటూ ఇటూ చూస్తూండగానే ఇల్లు చేరుకొంది ఆటో.

★ ★ ★

ఒకరోజున అవధాన్లుకి నగరం చూపిద్దామని బయల్దేరాడు మనోహరం. ముందుగా సిటీ బస్సెక్కి బిర్లా మందిర్ కెళ్ళారు.

"అబ్బ! పాలరాతితో ఏమి చక్కగా కట్టారా!" అబ్బురపడిపోయాడు అవధాన్లు.

తర్వాత పబ్లిక్ గార్డెన్స్‌లోకి తీసుకెళ్ళాడు.

"పువ్వులతో కళకళలాడుతూ చల్లగా వుంది రా ఉద్యానవనం" అన్నాడు అవధాన్లు.

జూబిలీహాల్, బాలభవన్ చూపించాడు. ఆ

తర్వాత కోఠి వెళ్ళి అక్కణ్ణుంచి 'జూ'పార్కుకి తీసుకెళ్ళాడు.

''ఆహా! ఎన్నిరకాల పక్షులు... ఎన్నిరకాల జంతువులు... వింత వింతగా వున్నాయి... ఎంతో శ్రమపడి తీసుకొచ్చుంటారు వీటిని'' అవధాన్లు ఆశ్చర్యానికి అవధుల్లేవు.

సగం తిరిగేటప్పటికి అవధాన్లుకి కాళ్ళు లాగాయి. వెళ్ళిపోదామన్నాడు. తిరుగు ముఖం పట్టారు.

బస్సులో వచ్చేటప్పుడు— ''ఈ తిన్నగా వెళ్తే చార్మినార్... అదిగో ఆ కనపడేదే సాలార్‌జంగ్ మ్యూజియం. ముఖ్యంగా చూడాల్సినది'' అన్నాడు మనోహరం.

''ఓహో! అలాగా'' అవధాన్లు.

★ ★ ★

రెండోరోజులు గడిచాక—

''అబ్బాయ్ మనోహరం! హైదరాబాదు అంటే అందాల నగరం భాగ్యనగరం అని గొప్ప పేరు కదరా!... పైగా రాష్ట్రానికంతకీ రాజధాని. గొప్ప గొప్పవాళ్ళు అంతా ఇక్కడే వుంటారు కదురా?''

''అవును మామయ్యా! మన హైద్రాబాదు నగరం ఎంతో చారిత్రాత్మకమైనది... నేను తీసుకెళ్ళి చూపించేవాణ్ణిగాని శెలవు దొరకటం లేదు'' అన్నాడు మనోహరం నిస్సహాయంగా.

''ఎందుకురా? ఒకసారి చెప్పాంగా. ఆ బస్సు నెంబర్లు అవీ చెప్పు. నేనే వెళ్ళి చూసొస్తాను'' ధీమాగా అన్నాడు అవధాన్లు.

ఏ బస్సెక్కాలో ఎలా వెళ్ళాలో అన్నీ వివరంగా చెప్పాడు మనోహరం. ఆ ప్రకారంగా ముందు సాలార్‌జంగ్ మ్యూజియంకి వెళ్ళాడు.

టిక్కెట్టు కొని లోనికి ప్రవేశించాడు. ఒక్కో గదిలోని బొమ్మల్నీ వస్తువుల్నీ వేయి కళ్ళతో తనివితీరా చూడసాగాడు.

''ఏమి లావణ్యం! అపురూపమైన కళాఖండాలు! జీవం ఉట్టిపడే అందాల అంగనల శిల్పాలు. అబ్బ! ఇన్నిటిని సేకరించిన వాళ్ళు నిజంగా గొప్పవాళ్ళు.''

పూటపూటంతా అందులోనే గడిపి బయటికొచ్చాడు అవధాన్లు.

''చారిత్రాత్మకమైనది చార్మినార్. చార్మినార్ అంటేనే హైదరాబాద్... హైదరాబాదొచ్చి చార్మినార్ చూడలేదంటే వూళ్ళో పరువుంటుందా'' గబగబా అడుగులేసుకుంటూ చార్మినార్ వైపు నడవసాగాడు.

అల్లంత దూరాన వున్న చార్మినార్‌ని చూసి ఆగిపోయి, తిలకించసాగాడు తన్మయత్వంతో.

''ధనాధన్... టప్... టప్... ధనాధన్... హటావో'' హఠాత్తుగా కేకలు అరుపులు కేకలు.

వీపుమీద గట్టిగా దెబ్బ (లాఠీ) తగలటంతో నడ్డి విరిగినంత పనైంది అవధాన్లుకి.

కళ్ళు తెరిచి చూసేటప్పటికి పోలీసులు... జనం... కోలాహలం మధ్య తను!

రాళ్ళ వర్షం... లాఠీ దెబ్బలు. కత్తులు దూసుకొంటున్నాయ్. లాఠీలు విరుగుతున్నాయ్. దొరికిన జనాన్ని బాదుతూ వ్యానులోకి తోసేశారు, కొందరు గూండాలతో సహా.

అవధాన్లు కూడా కటకటాల వెనక్కి నెట్టబడ్డాడు.

హైదరాబాదు అందం ఎంత గొప్పగా వుందో, అక్కడ ఎలాంటి గొప్పవాళ్ళు వున్నారో అది కూడా అర్థమైంది పాపం అవధాన్లుకి.

★ ★ ★

రెండురోజుల కర్ఫ్యూ తర్వాత మనోహరం హాస్పిటళ్ళు, పోలీసు స్టేషన్లు గాలించి ఎలాగైతే ఓ పోలీసుస్టేషన్లో పట్టుకున్నాడు మేనమామని.

●

## వర్షంలో తడవటం సరదా!



ఆ సరదా చిన్న పిల్లలందరికీ ఉంటుంది. వయసు పెరిగే కొలదీ దానిని వదిలి పెట్టేస్తారు. కాని ''సుజాతామెహతా'' కి ఇప్పటికీ వర్షమంటే భలే సరదా! ఫిల్మ్‌సిటీలో 'హమ్‌హై శక్తిశాలీ' షూటింగ్ జరుగుతుండగా హఠాత్తుగా వాన వచ్చింది. అందరూ పారి పోయినా, సుజాత ముద్దగా తడిసి ఆనందిస్తూ ఫరా, ముఖేష్‌ఖన్నాలను కూడా వర్షంలోకి లాగిందట!


## అపూర్వ శక్తిగల ఉంగరం

మీరు ఇప్పుడు నిరాశచెందకండి. శుభముహూర్తంలో గ్రహానుసారం తయారుచేయబడిన ఈ తాంత్రిక ఉంగరం ధరించడం వలన కోరుకున్న వ్యక్తిని వశం చేసుకునే వీలుంది. కఠిన హృదయులు కూడా మీ వశంలోకి వచ్చి, మీ అడుగు జాడలలో నడుచుకుంటూ మీ ఆజ్ఞను శిరసావహిస్తారు. ఇష్టపడినవారితో వివాహం జరుగుతుంది. ఉద్యోగం దొరుకుతుంది. ప్రేతాత్మలతో మాట్లాడవచ్చు. కోర్టులో గెలిచే అవకాశం ఉంది. పరీక్షలలో ఉత్తీర్ణులవ్వవచ్చును. వ్యాపారంలో లాభం వస్తుంది. దుష్టగ్రహాలు శాంతిస్తాయి. జీవితం సుఖశాంతులతో నడుస్తుంది.

ఈ తాంత్రిక ఉంగరం యొక్క వెల రూ. 51/–24 గంటలలో వెంటనే ప్రభావం చూపిస్తుంది. మీ పేరు ప్రకారం అష్టధాతువులతో తయారుచేయబడుతుంది. చాందీవారి ప్రత్యేక సికిందర్ ఉంగరం వెల రూ. 101/–తపాలా ఖర్చులు అదనంగా చెల్లించవలసి ఉంటుంది. ఈ ఉంగరాల ప్రభావం ఎప్పుడూ తప్పుగా పనిచేయదు. వీటి ప్రభావం సరిగా కనుక లేకుంటే మీరు చెల్లించిన మూల్యానికి రెట్టింపు వాపసు చేయబడుతుంది. ఇది వాస్తవం కాదని నిరూపించగలిగినట్లయితే అట్టివారికి రూ. 1000/– నగదు రూపములో ఇవ్వబడుతుంది. ఒకసారి వాడి చూడండి మీకే తెలుస్తుంది. ప్రత్యేక శక్తివంతమైన ఉంగరం రూ. 275/–లు.

V.P.P.ద్వారా తెప్పించుకునే చిరునామా: పోస్టేజి అదనం.

SANKAT HARAN ASHRAM (H.W)
P.O. Maira Barith (GAYA)